తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
26 అక్టోబర్ 2025
పేజీలు : 10
Follow :

# జోరుగా మట్టి తవ్వకాలు

## పట్టించుకోని అధికారులు



**తూప్రాన్, అక్టోబర్ 25 (జనం సాక్షి):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధి బ్రాహ్మణపల్లి శివారులో గల 214 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి నుండి రాత్రి వేళల్లోఅక్రమంగా భారీ మొత్తంలో మట్టిని హిటాచీలతో తొవ్వుతూ జెసిబిల సహాయముతో టిప్పర్ల ద్వారా తరలిస్తున్న అధికారి పట్టించుకోవడం లేదని విమర్శలు వస్తున్నాయి. గత కొంతకాలంగా యదేచ్ఛగా టాటా కాఫీ వెనుక భాగంలో ఉన్న కొండలను, గుట్టలను, తవ్వి అక్రమంగా మట్టిని అమ్ముకుంటూ లక్షల్లో దండుకుంటున్నా మాఫియా. సహజ వనరులలో ముఖ్యమైనది మట్టి ప్రకృతికి పట్టు కొమ్మలుగా ఉన్న గుట్టలను, కొండలను యంత్రాల సహాయంతో తవ్వి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ ప్రకృతికి తీరని లోటును కల్పిస్తున్నారు.

**రాత్రి 10 దాటితే సరీ మట్టి టిప్పర్ల జోరు**

రాత్రి 10అయింది అంటే సరి హిటాచిలతో తవ్వుతూ టిప్పర్ల ద్వారా రాత్రి వేళలో మట్టి మాఫియా తరలిస్తుండగా ప్రశ్నిస్తున్న వారిని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సమీపస్తులు సమాచారం అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని విమర్శలు వినవస్తున్నాయి వివిధ శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టినట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు.

దీని వెనుక గల ఆంతర్యం ఏమిటో అర్థం కాక సతమతమవుతున్న సమీప ప్రాంత ప్రజలు. సమాచారం అందించిన స్పాట్ వద్దకు వెళ్లి అదుపులోకి తీసుకోలేక పోతున్నా ప్రభుత్వ అధికారులు. అక్రమ మట్టి వ్యాపారస్తులకు ప్రజా ప్రతినిధుల అండదండలు, అధికారులకు మట్టి మాఫియాకు మధ్యవర్తిత్వం ఉండడం వలన అక్రమ మట్టి వ్యాపారాలు పెట్రేగిపోతున్నాయి. ఇలా అయితే ప్రభుత్వ భూముల్లో కొలువైయున్న కొండలు గుట్టలు తరిగి ప్రకృతి నాశనం కావడం తథ్యం. ఇప్పటికే కాలుష్యంతో పర్యావరణం పూర్తిగా నాశనం అవుతూ అనేక విపత్తులు చోటు చేసుకోవడం జరుగుతుంది. ఇలాంటి అక్రమ యదేచ్ఛ కార్యక్రమాలు కొన సాగుతుంటే రాబోయే రోజుల్లో విపత్కార పరిస్థితులు ఎదురవడం ఖాయం. అధికారులు స్పందించి అక్రమ మట్టి మాఫియా నుండి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.





### మన్యంకొండ దేవాలయ ప్రాంగణంలో

## కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే యెన్నం శంకుస్థాపన

**మహబూబ్ నగర్ టౌన్ 24 (జనం సాక్షి)**
మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయ ఆవరణలో రూ.50 లక్షల ముడా నిధులతో నూతనంగా నిర్మించనున్న కళ్యాణ మండపం నిర్మాణపు పనులకు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం కొండపై కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి పురాతనమైన మన్యం కొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మన నియోజకవర్గంలో ఇటువంటి దేవాలయాలు ఎక్కడ ఉన్నా వాటిని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. తదనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మారే పల్లి సురేందర్ రెడ్డి, బుద్ధారం సుధాకర్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ నాయకులు మైత్రి యాదయ్య, ఖాజా, మల్లు అనిల్ కుమార్ రెడ్డి, అనిల్, జున్ను సురేందర్, గోవింద్ యాదవ్, ఆలయ ధర్మకర్త అలహరి మధుసూదన్ కుమార్, ఇఓ శ్రీనివాస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

### చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి



**మెదక్, అక్టోబర్ 25(జనం సాక్షి)**
చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. మిగతా 9లో..



# డిజి కలిసిన పేట ఎస్పీ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 25(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ శనివారం మల్టీ జోన్- 2 అడిషనల్ డీజీ డి ఎస్ చౌహాన్‌ను పూల బొకే అందించి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ వినీత్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# సిసిఐ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల




**గద్వాల నడిగడ్డ, అక్టోబర్ 25(జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలాజీ జీన్నింగ్ మిల్లులో శనివారము సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంను కాంట పూజ చేసి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రారంభించినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీసీఐ ద్వారా త్వరగా ప్రారంభించాలి కానీ చాలా ఆలస్యంగా ప్రారంభిస్తున్నందుకు చింతిస్తున్నానని,సీసీఐ కొనుగోలుకు కేంద్రానికి వచ్చే రైతులు కపాస్ కిసాన్ యాప్ లో ఆన్లైన్ చేసుకునే ప్రాసెస్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.భారతదేశంలోనీ వ్యవసాయంలొ కానీ రైతులలొ కానీ అంత టెక్నాలజీ ఇంకా పెరగలేదని ఈ యాప్ ప్రక్రియ రైతులకి ఇబ్బందికరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.
సిసిఐ కొనుగోలు కేంద్రం వల్ల రైతులకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మిగతా 8లో..

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25(జనం సాక్షి):** బసవ తారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉదయం 9 గంటల ప్రారంభం అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరానికి నిపుణులైన వైద్యు లచే క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీఏపీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామి నేషన్, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్ మెడ, అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ, నోటి పరీక్షలన్ని నిపుణులైన వైద్యుల క్లినికల్ ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తారని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవా లని అన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవ చ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపా డుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్ష ణాలు కనిపించక పోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహద పడుతుందని అన్నారు. కాగా ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా ఈ కార్యక్రమంలో బసవతా రకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇస్ట్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డిఎంహెచ్ఓ డాక్టర్ జయచంద్ర మోహన్ డాక్టర్ అనుదీప్, డాక్టర్లు, ఆయా సబ్ సెంటర్‌ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.





# అందరి ఆశీస్సులు అందుకున్న రతంగ్ దంపతులు

**- వైభవంగా షష్టిపూర్తి వేడుకలు**
**- హాజరైన జాతీయ,రాష్ట్ర ప్రతినిధులు,నాయకులు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొత్తకాపు రతంగ్ పాండురెడ్డి రత్నమాల దంపతుల షష్టిపూర్తి వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ వేడుకలో ఆ దంపతులు మహామహుల ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ వేడుకల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బిజెపి జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, పాలమూరు ఎంపీ డి కే.అరుణ, మాజీ ఎంపీ. ఎపి జితేందర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణా సంఘం సభ్యుడు నాగురావు నామాజీ, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి, నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి, ఆర్ఎస్ఎస్ ప్రాంత, జిల్లా ప్రతినిధులు పాల్గొని సన్మానించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రతంగ్ దంపతులు బండారు దత్తాత్రేయను సన్మానించి పాద నమస్కారం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.

# మృతుని కుటుంబానికి నాగం తిరుపతిరెడ్డి ఆర్థిక సహాయం

**రేవల్లి, అక్టోబర్ 25 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన పాపసుల్తాన్ అనే వ్యక్తి హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతు మృతి చెందారు. ఈ విషయన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న గ్రామానికి చెందిన విజన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ నాగం తిరుపతి రెడ్డి తన ట్రస్ట్ అయినా ఎన్టీఆర్ చారటబుల్ ట్రస్ట్ ద్వారా 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. గ్రామ బిఆర్ఎస్ నాయకులు శనివారం మృతుడు పాపసుల్తాన్ ఇంటికి వెళ్లి అయన కుటుంబ సభ్యులను పరామర్శించి, అతని పెద్దకుమారుడు ఇమామ్ కు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడు తూ గ్రామంలో ఆపదలో ఉన్నవారికి తన చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందించినందుకు నాగం తిరుపతి రెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగం ప్రతాప్ రెడ్డి,, బిఆర్ఎస్ నాయకులు దొడ్డి కుర్మయ్య, శ్రీనివాస్ రెడ్డి, కె.పాపులు, వై. చంద్రయ్య, జానయ్య, రాములు, మహమూద్, పరుశరామ్, వెంకటేష్, అంజి. గౌరీదేవిపల్లి తిరుపతి, మాధవ్‌లు పాల్గొన్నారు.



NAGAM THIRUPATI REDDY
CHARITABLE TRUST

# ఎన్టీఆర్ ట్రస్ట్ 20 వసంతాలు

**రేవల్లి, అక్టోబర్ 25 (జనంసాక్షి)**
వనపర్తి జిల్లాలోని రేవల్లి మండల పరిధిలో గల నాగపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త విజన్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి సేవ భావంతో పేద పరిస్థితిలలో ఉన్న వారికీ తన వంతు సహాయం చేయాలనే మంచి ఉద్దేశంతో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ను అక్టోబర్ 2005లో ఏర్పాటు చేసి ఇప్పటికి 20 వసంతాలు పూర్తి చేసుకున్నది. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ భర్త శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి ఒక అనామకునిగా హైద్రాబాద్‌కు వెళ్లి స్వయంకృషితో అహర్నిశలు కష్టపడి, అభివృద్ధి చెంది ఒక వ్యాపార సంస్థ ఏర్పాటు చేసి విజయవంతంగా నడుపుతున్నాడాన్నారు. కష్టం ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో నాగం తిరుపతి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారని, ట్రస్ట్ ద్వారా సుమారు 13880 మందికి ఆర్థిక సహాయం చేశారు. 130 గ్రామాలలో గుడులను నిర్మించారు. ఒక స్వంత బ్యానర్ ఏర్పాటు చేసి టాలీవుడ్‌లో 7 సినిమాలు నిర్మాణం చేశారు. 2017 సంవత్సరం దేశంలోనే ప్రసిద్ధి చెందిన బాలపూర్ గణేష్ లడ్డు వేలం పాటలో దక్కిచ్చుకున్నారని అన్నారు. ఆయనకు 2018 డాక్టరెట్ పురస్కారం లభించింది. అలాంటి వాడు తమ గ్రామస్తుడు కావడం నాగపూర్ గ్రామానికి గర్వకారణం అని శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డాక్టర్ నాగం తిరుపతి రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ఆర్థికంగా ఉన్న వారు కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవడానికి ముందుకు రావాలని అన్నారు.

# ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి ఆర్‌కె అమ్మను పరామర్శించిన సిపిఎం నాయకులు



**వీపనగండ్ల,అక్టోబర్ 26 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ప్రధాన కార్యదర్శి రామకృష్ణ అమ్మ మధుగని ఎల్లమ్మ పక్షవాతంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ జబ్బార్, సిపిఎం మండల కమిటీ సభ్యులు పరామర్శించారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని సలహా ఇచ్చారు. ధైర్యంగా ఉండాలని తెలిపారు. సిపిఎం పార్టీ పార్టీ సభ్యులకు అన్ని వేల అండగా ఉంటుందని అన్నారు. సిపిఎం పార్టీ నాయకులు మహమూద్, పెద్ద కాజా, సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డి బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సిహెచ్ వెంకటయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఆది,ఆశన్న తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

# కామ్రేడ్ మధుగని పెదరాముడు మృతదేహానికి నివాళులర్పించిన సిపిఎం నాయకులు

**వీపనగండ్ల, అక్టోబర్ 26 (జనం సాక్షి)**
సిపిఎం వీపనగండ్ల గ్రామ,మండల కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కామ్రేడ్ పెద్ద రాములు అనారోగ్యంతో చనిపోయారు. కామ్రేడ్ మధు గాని పెద్ద రాముడు భౌతికా యానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జబ్బార్, పార్టీ సీనియర్ నాయకులు మహమూద్, పెద్ద కాజా, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి గ్రామ పార్టీ నాయకులతో కలిపి పార్టీ జెండాను కప్పి, పూలదండ వేసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జబ్బార్ మాట్లాడుతూ వీపన గండ్ల సిపిఎం నిర్మాణంలో కీలక బాధ్యతలు వహించి పేదప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని అన్నారు. ఉద్యమంలో అనేక ఆటుపోట్లను దాడులను ఎదుర్కొని పార్టీ ఎదుగుదల కోసంగ్రామ అభివృద్ధి కోసం దాదాపు 40 సంవత్సరాల పాటు కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామ ఉపసర్పంచ్ గ పనిచేసిన కామ్రేడ్ మధుగని (పెద్ద)రాముడు మరణం పార్టీకి తీరని లోటు అని సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు రవి ప్రసాద్ గౌడ్, కెవిపిఎస్ నాయకులు మురళి, సిపిఎం సీని యర్ నాయకులు బాలస్వామి, సిహెచ్ వెం కటయ్య, మండల నాయకులు ఆశన్న, ఈశ్వ ర్, చిన్న రాముడు, ఆంజనేయులు, వెంకన్న, రామకృష్ణ, నవీన్,రాముడు,రామన్ గౌడ్, రఘు, నాగరాజు, శరత్ పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి

**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25 (జనం సాక్షి)** : ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి అన్నారు. శనివారం దామరిగిద్ద మండల కేంద్రంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించి లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ షాదిముబారాక్ చెక్కులు అలాగే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండలంలోని వత్తుగుండ్ల పాఠశాలలో వంటగదిని ప్రారంబించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు మేలు చేసేందుకు చివరి గింజ కొనాలనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే



పేదింటి ఆడబిడ్డకు కల్యాణ లక్ష్మీ షాదిముబారాక్ పథకం అమలు చేస్తున్నామని, విద్యార్థుల సంక్షేమం కోసం పౌష్టిక ఆహారం అందించేందుకు బోజన పథకంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

# రూ. కోట్ల భూమి కబ్జా

- 2012లో పుణ్యమూర్తి సత్యమ్మ మృతి, వారసులు ఎవరూ లేరు
- సీసీఎల్ఏ ద్వారా తప్పుడు డాక్యుమెంట్ లతో చేతులు మారిన వైనం
- నాలా కన్వర్షన్ చేసి ప్లాట్లు అమ్మకాలు చేసే కుట్ర దారులు
- ఆ భూమిని వెల్టూరు గ్రామపంచాయతీ కి అప్పగించాలని గ్రామస్తుల డిమాండ్
- గ్రామస్తులు మొరపెట్టిన పట్టించుకోని అధికారులు



**అచ్చంపేట అక్టోబర్ 25 జనం సాక్షి** : నియోజకవర్గ పరిధిలోని ఉప్పు ముంతల మండలం లోగల వెల్టూరు గ్రామపంచాయతీలో సుమారు నాలుగు కోట్లకు పైగా విలువచేసే భూమిని సంబంధిత వారసురాలు మరణించిన తర్వాత కొందరు గుట్టుచప్పుడు కాకుండా స్వాహా చేసి అక్రమంగా డాక్యుమెంట్స్ సృష్టించి పట్టా చేసుకొని కోట్ల రూపాయలు గడించేందుకు కుట్రలు జరుగుతున్నా యని అట్టి భూమిని స్వాధీనం చేసుకొని గ్రామ పంచాయతీ అప్పగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామస్తుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ ప్రధాన రహదారి కి ఆనుకొని ఉన్న వెల్టూరు గ్రామపంచాయతీ గేటు వద్ద పై గ్రామానికి చెందిన పుణ్యమూర్తి సత్యమ్మ పేరున 39 గుంటల వ్యవసాయ భూమి ఉన్నదన్నా రు. ఆమె 2012లో మృతి చెందిందని తనకు సం బంధించిన వారసులు ఎవరు లేకపోవడం వలన అట్టి విలువైన భూమి పైన గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు కన్ను వేసి అధికారులను లోప రుచుకొని కోట్ల విలువ చేసే భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారని గ్రామస్తులు ఆరో పిస్తున్నారు. అక్రమార్కులకు రెవెన్యూ అధికారుల అండదం డలు ఉండడం వలన పై భూమి అన్యాక్రాంతం అయిందంటున్నారు.

**రెవిన్యూ అధికారుల తప్పిదం వలన చేతులు మారిన భూమి ని..?**

ఉప్పునుంతల మండల రెవెన్యూ అధికారుల తప్పిదం వలన కోట్లాది విలువైన భూమి సులు వుగా చేతులు మారాయని అందుకు నిదర్శనం పుణ్యమూర్తి సత్యమ్మ పేరున సర్వేనెంబర్ 213/AB/ 1/1/1 26 గుంటల ఎకరాల ఉన్న భూమి, అచ్చంపేట మండలం పలకపల్లి వాస్తవ్యులు బొల్లె పోగు మురలీధర్ పేరున ఉప్పునుంతల రెవిన్యూ అధికారులు డాక్యుమెంట్ నెంబర్ 118/2011 రిజిస్టర్ చేయగా... అదే రిజిస్టర్ నెంబర్ ఉప్పునుంతల మండలం తాడూరు గ్రామానికి చెందిన పి జంగయ్య కు 118/2011 సబ్ రిజిస్టర్ ఆఫీస్ అచ్చంపేట (1401) నెంబర్ తో రిజిస్ట్రేషన్ చేయడం చూస్తుంటే.. ఎంత గుడ్డి గా భూమిని రిజిస్ట్రేషన్ చేశారో అర్థం అవుతుంది. అలాగే మూడవత్ రామాజీ అనే వ్యక్తికి సర్వే నెంబర్ 213 AB/ 1/1 13 గుంటల ఎకరాల భూ మిని రెవిన్యూ అధికారులు ఎలాంటి లింకు డాక్యు మెంట్ లేకుండా గానే 945/1996 రిజిస్ట్రేషన్ చేశారు. మొత్తంగా పుణ్యమూర్తి సత్యమ్మ పేరున ఉన్న 39 గుంటల ఎకరాల భూమిని తప్పుడు డాక్యుమెంట్లతో పై వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకు న్నారని గ్రామస్తులు గట్టిగా ఆరోపిస్తున్నారు.

**సీసీఎల్ఏ ప్రకారం...**

భూమిని చీఫ్ కమిషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం ఆ డాక్యుమెంటరీ పరిమితి 13 స.రాలు వాల్యుయేషన్ పరిధిగా పరిగణిస్తారు. కానీ అందుకు విరుద్ధంగా అక్రమార్కులు తప్పుడు డాక్యుమెంట్ల సృష్టించి సంబంధిత అధికారులను లోపరుచుకొని లక్షల్లో చేతులు మార్చి విలువైన 39 గుంటల ఎకరాల భూమిని స్వహా చేసే కుట్రలు జరిగాయని వెల్టూరు గ్రామానికి చెందిన అమరేందర్ రెడ్డి, గుద్దటి బాలరాజు, చింతజి వెంకట్ ప్రహ్లాద్, మాజీ సర్పంచ్ మేడ జంగయ్య, వెంకటయ్య, సుకరి నాగరాజు, శ్యాంసుందర్, మాజీ డిప్యూటీ సర్పంచి దేవర్ల వెంకటయ్య తదితరులు బలంగా ఆరోపిస్తున్నారు.

**జిపికి కేటాయించాలి..**

పుణ్యమూర్తి సత్యముకు మరణించిన తర్వాత ఆమెకు సంబంధించిన వారసులు ఎవరూ లేకపోవడం వలన అక్రమంగా కోట్లాది విలువచేసే 39 గుంటల ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా గ్రామపంచాయతీకి కేటాయించాలని 9 జూన్ 25న అప్పటి తాసిల్దార్ కు రెవెన్యూ సదస్సులో ఫిర్యాదు చేశామని, ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఆ భూమిని గ్రామ పంచాయతీకి కేటాయించడంలో నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు అధికా రులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించకపోతే గ్రామం తరపున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడుతామని హెచ్చరిస్తున్నారు.



# షష్టిపూర్తి వేడుకలో అట్రాక్షన్ గా నిలిచిన అత్తాకోడళ్ళు

- కాటేపల్లి రమణారెడ్డి క్రేజ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 25(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు కే.రతంగ్ పాండురెడ్డి దంపతుల షష్టిపూర్తి వేడుకలలో రెండు విశేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకకు బిజెపి పాలమూరు ఎంపీ డి కే.అరుణ,నారాయణపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి హాజరయ్యారు. పార్టీలు వేరు అయినా ఇద్దరు అత్తా కోడళ్లు అయితే షష్టిపూర్తి వేడుక బిజెపి నాయకుడిది కావడం విశేషం. అందులో ఎంపీ అరుణ,ఎమ్మెల్యే పర్నిక రెడ్డి పక్కపక్కనే కూర్చుని పాల్గొని ఆప్యాయంగా మాట్లాడుకుంటూ కలిసి భోజనం చేయడం అందరినీ ఆకట్టుకుంది. అలాగే డబుల్ షూటర్ గా గత అసెంబ్లీ ఎన్నికల్లో హేమా హేమీలు మాజీ సి ఎం.కేసీఆర్,ప్రస్తుత సి ఎం రేవంత్ రెడ్డి నీ ఇద్దరిని ఓడించి ఎమ్మెల్యేగా గెలిచిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణ రెడ్డి పై వేడుకకు వచ్చిన బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలే కాకుండా వివిధ పార్టీల నేతల,కార్యకర్తలు అభిమానులు విశేష అభిమానం చూపించారు. ఆయనతో ఫోటోలు దిగేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు.

# రైతులను రారాజులూగా చూడలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**కృష్ణ, అక్టోబర్ 25 (జనం సాక్షి):** మండలం చేగుంట,తంగిడి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ మాగనూరు ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.ఎ.సి.ఎస్ ఉపాధ్యక్షులు విజయకుమార్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు గిట్టు బాటు ధర అందేలా చర్యలు తీసుకుంటందని అన్నారు. వారికి గిట్టు బాటు ధర తో పాటు బోనస్ ఇస్తుందని తెలిపారు. రైతులు నష్ట పోరాదనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని. ప్రభుత్వ మద్దతు రకం (ఎ) ధర 2389/-, క్వింటాలకు, సాధారణ మద్దతు రకం ధర 2369/- క్వింటాలకు, సన్న వడ్లకు 500 బోనస్‌గా ప్రభుత్వం చెల్లింస్తుందని తెలిపారు. ప్రతి గింజ తిసుకొని రైతుకు లాభం చేకూరుస్తామని అన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. దళారుల నమ్మి రైతులు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ ఉపాధ్యక్షులు విజయకుమార్ గౌడ్ డైరెక్టర్, సోమశేఖర్ గౌడ్, రాజప్ప గౌడ్, సంఘం సిఇఓ గోవర్ధన్ రెడ్డి, ఆర్ఐ కృష్ణ మండల శ్రీనివాస్ గౌడ్, సెంటర్ ఇన్చార్జి, గ్రామ రైతులు, మండల అధికారులు, వివిధ పార్టీ నాయకులు, తదితరులు, రైతులు పాల్గొన్నారు.





## అంగన్వాడిల్లో 'ఎర్లీ చైల్డ్ వుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్'

**వీపనగండ్ల, అక్టోబర్ 25 (జనం సాక్షి) :** వీపడగట్ల మండల కేంద్రంలోని వివిధ అంగన్వాడి కేంద్రాలలో ఎర్లీ చైల్డ్ వుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి నెలలో నాలుగవ శనివారం అంగన్వాడి కేంద్రాలలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అంగన్వాడి ఉపాధ్యాయులు తెలిపారు. ఈ సి ఈ కార్యక్రమంలో పిల్లలతో నీతి కథలు చెప్పించడం, పాటలు పాడించడం, విద్యార్థులే స్వయంగా వివిధ బొమ్మలను తయారు చేయడం, బొమ్మల పేర్లను తమ తల్లిదండ్రులతో చెప్పించడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో కథలు చెప్పించడం వలన సృజనాత్మక పెరిగి, భాషాభివృద్ధికి దోహదం చేస్తాయని అన్నారు. తమ పిల్లలలో సృజనాత్మక త ను గుర్తించడానికి అంగన్వాడి ఉపాధ్యాయులు ఈ సి సి ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ అంగన్వాడి ఉపాధ్యాయులు సువర్ణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా చిన్నమ్మ పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృషభం మృతి



**ఖిల్లా ఘనపురం, అక్టోబర్ 25 (జనం సాక్షి) :** ఖిల్లా ఘనపురం సుబ్బ రెడ్డి రైతు వృషభం విద్యుత్ షాక్‌తో మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలోని పిల్లి వాగు దగ్గర శనివారం చోటు చేసుకుంది వివరకాలకు వెళితే మిల్క్ మియాన్ పల్లి గ్రామానికి చెందిన రైతు గూడూరు నాగి రెడ్డి వృషభం మిల్క్ మియాన్ పల్లి గ్రామానికి ,ఘనపురం గ్రామానికి మధ్య ఉన్న పిల్లి వాగు దగ్గరలో ఉన్న ఓ రైతు పొలంలో బోరు దగ్గరా ఉన్న విద్యుత్ తీగా ఇటీవలె కురుస్తున్న గాలి వర్షాలకు విద్యుత్ తీగా దాదాపు పూర్తిగా నెల మట్టానికి చేరడం తో శనివారం గూడూరు నాగి రెడ్డి రైతు వృషభం గడ్డి మేసుకుంటూ వెళ్తుండగా విద్యుత్ తీగలు కాలుకి తగిలి షాక్ గురై అక్కడికక్కడే మరణించింది ,సమాచారం అందుకున్న పశు వైద్య సిబ్బంది వి.ఎల్.ఓ. వెంకట సుబ్బారెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి పంచానమా నిర్వహించడం జరిగింది. దాదాపు లక్ష వరకు విలువ చేసే చేతుకు వచ్చిన వృషభం రైతు వ్యవసాయా పనులలో సహాయం చేస్తున్న సమయంలో మరణించటంతో యాజమని నాగి రెడ్డి, గౌరమ్మలు కుటుంబం తీవ్ర మనస్థానికి గురైయారు సంఘటన స్థలానికి చేరుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రవి నాయక్, గౌరమ్మ నాగిరెడ్డి కుటుంబాన్ని కుటంబానికి దైర్యం చెప్పారు ఆయన వెంట పశు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించండి

**మాగనూర్ అక్టోబర్ 25 (జనం సాక్షి) :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోనే ధాన్యం విక్రయించి రైతులు లబ్దిపొందాలని మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి అన్నారు.శనివారం మండలంలోని ఉజ్జెల్లిలో ఐకెపి పిపిసి సెంటరును అధికారులతో కలసి ప్రారంబించారు. సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ అందజేస్తుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్ర మాల్లో ఆర్ఐ బాల్ రాజు, సిసి కురుమన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, నరసింహారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,వాకిటి రాజు, రవీందర్, వాకిటి రాజు డీలర్ నరసింహులు, మేకల నర్సింగప్ప, అవసలి మొనప్ప, రైతులు ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏబీవీపీ దిష్టిబొమ్మ దహనం

**మహబూబ్ నగర్ టౌన్ 25 (జనం సాక్షి)**

పాలమూరు యూనివర్సిటీ ఏబీవీపీ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదలలో రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని నిరసిస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ఆల్ యూనివర్సిటీస్ కో కన్వీనర్, యూనివర్సిటీ కార్యదర్శి కృష్ణ కుమార్, రవితేజ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థ రోజురోజుకూ క్షీణిస్తోందన్నారు. విద్యా శాఖకు మంత్రి లేకపోవడం, పర్యవేక్షణ లోపించడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల కాకపోవడం వల్ల అనేక మంది విద్యార్థులు మధ్యలోనే చదువు ఆపాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రైవేట్ కాలేజీలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడిందన్నారు. స్కాలర్షిప్ అనేది ప్రభుత్వ భిక్ష కాదు, విద్యార్థుల హక్కు. నిధుల విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్లక్ష్య వైఖరిని వెంటనే మార్చుకోవాలని డిమాండ్ చేశారు. వీలైనంత తొందరలో విద్యార్థుల అభ్యున్నతి కోసం కేటాయించిన నిధులు వెంటనే విడుదల చేయాలని, లేదంటే ప్రభుత్వం విద్యార్థుల ఆగ్రహాన్ని ఎదుర్కోక తప్పదని.. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు ఉదృతం చేస్తామని హెచ్చరి ంచారు. స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సంగీత, శరత్, హరికృష్ణ, గోపి, అర్జున్, నందిని, రేణుక, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.






## వనపర్తిలో భారీ వర్షం

- జలదిగ్బంధంలో ప్రజలు
- మర్రికుంట చెరువు వల్ల వనపర్తికి ముప్పు
- మర్రికుంట చెరువు అలుగు నీళ్లను దారి మల్పడంతో ప్రజల కష్టాలు
- అవసరం లేని చోట కల్వర్టు నిర్మాణం
- పెబ్బేరు ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం

జిల్లాకు గుండెకాయ లాంటి కలెక్టర్ ఎస్పీ పర్యటించే రోడ్డు

- జిల్లా కేంద్రంలో పర్యటించిన బిజెపి పార్టీ బృందం





**వనపర్తి బ్యూరో అక్టోబర్ 25 జనంసాక్షి**

ప్రభుత్వ అసమర్థత కారణంగా, వనపర్తిలో కురిసిన భారీ వర్షానికి పలు కాలనీ వాసులు జలదిగ్బంధంలో పడ్డారు. అందుకు కారణం మర్రికుంట చెరువు అలుగు నీళ్లను దారి మల్పడంతో ప్రజల కష్టాలు మొదలయ్యాయి. అవసరం లేని చోట కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో,శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి పెబ్బేరు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మరికుంట చెరువు నుంచి ఉదృతంగా ప్రవహిస్తున్న అలుగు నీటి ధాటికి, పెబ్బేరు ప్రధాన రహదారిపై రాకపోక లకు తీవ్ర అంతరాయంతో పాటు, పట్టణంలోని పలు కాలనీల ప్రజల ఇబ్బందులను, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూ రు రవీందర్ నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ, ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు లతో కూడిన బిజెపి పార్టీ బృందం మర్రికుంట చెరువు నుంచి రోడ్డుపై ఏరులై పారుతున్న నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ గతంలో మర్రికుంట చెరువు కింది సాగు భూములకు మూడు తూముల ద్వారా సాగునీరు పారేదని రాను రాను జిల్లా కేంద్రం విస్తరిం చడంతో వివిద ప్రాంతాల ప్రజలు, పెద్దయెత్తున ఇళ్లను నిర్మించుకోవడంతో, పెద్ద కాలనీగా 9వ వార్డుగా మారడం, సాగు భూములు లేకపోవడంతో తూములను మూసి వేయడం జరిగిందని,అయినప్పటికీ అలుగు పారే మార్గం కాకుండా దారి మళ్లించి కాంట్రాక్టుల కొరకు పార్టీలు మారే నాయకులు చేపట్టిన బ్రిడ్జి నిర్మాణం ఉపయోగం లేకుండా పోయిందని విమర్శించారు.జిల్లా కేంద్రం నుండి కర్నూల్ వెళ్లే ప్రధాన రహదారిగా జిల్లాకు గుండెకాయ లాంటి జిల్లా కలెక్టరేట్ ,ఎస్పీ కార్యాలయం మెడికల్, నర్సింగ్ కళాశాలలు,నూతనంగా కోర్టు భవనాల సముదాయ నిర్మాణం కోసం శంకుస్థాపన కేంద్రీయ విద్యాలయం,కూడా అక్కడే నిర్మాణం చేపట్టడం,భవిష్యత్తులో ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు మరికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న సందర్భంలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని, నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డు పై జిల్లా కలెక్టర్,ఎస్పీ, శాసనసభ్యులు,రాజకీయ ప్రముఖులు నిత్యం రాకపోకలు చేస్తున్నప్పటికీ రోడ్డుపై వరద నీరు ఉదృతంగా ప్రవహిస్తూ రాకపోకలకు తీవ్ర అంతరాయం జరిగిన ప్రభుత్వం స్పందించడం లేదని బిజెపి పార్టీ నాయకులు మున్నూరు రవీందర్ డి, నారాయణ పెద్దిరాజు, తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, నిర్లక్ష్యం వల్లనే చెరువు వరద ఉధృతి సమస్య పరిష్కారం కాలేదని, గత రెండు వారాల క్రిందట కురిసిన వర్షాలకు ఎదురైన సమస్యలపై బిజెపి పార్టీ వెలుగులోకి తెచ్చినా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పట్టించుకోలేదని, చెరువు నీరు అస్తవ్యస్తంగా ప్రవహించడంతో ఐజయ్య కాలనీ, సాగర్ కాలనీ, భగీరథ కాలనీల్లో ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా అధికారులు, ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పట్టణ మున్సిపాలిటీలో మున్సిపల్ శాఖ అధికారుల నిర్లక్ష్యం మరొకపక్క ఇరిగేషన్ శాఖ, రోడ్లు భవనాల శాఖ, అధికారులు నిర్లక్ష్యం వల్ల గత వర్షాకాలం సీజన్ లో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న ఇళ్ళు రోడ్లు భవనాలు, మున్సిపాలిటీ రోడ్లు ఇప్పటికీ మరమత్తు చేయలేదని కాంట్రాక్టు పనులు కమిషన్ల పై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని మర్రికుంట చెరువు నీళ్లు ప్రస్తుతం వ్యవసాయ అవసరాలకు ఉపయోగపడటం లేదని ఆలుగుపారే మార్గాన్ని మార్చి వేరే ప్రాంతంలో బ్రిడ్జి నిర్మాణ పాపం వల్లనే ఈ దుస్థితి నెలకొన్నదని అలుగునీరు ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలని అక్కడ నిర్మించిన బ్రిడ్జి నిర్మాణంలో జరిగిన అక్రమాలు అవినీతినిపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి కాంట్రాక్టర్ కు బిల్లులు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ జిల్లా అధ్యక్షులు డి నారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు సీనియర్ నాయకులు దాసరాజు ప్రవీణ్ మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, కోశాధికారి కూన శ్రీకాంత్, కడమంచి శివ, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ మాఫియాపై రెవెన్యూ అధికారుల మెరుపు దాడి

**రూ: కోటి విలువచేసే ఇటాచి స్వాధీనం, పోలీస్ స్టేషన్‌కు తరలింపు**

**అక్రమంగా మైనింగ్ కు పాల్పడితే ఉపేక్షించేది లేదు**

**జహీరాబాద్ ఆర్డీఓ దేవుజా హెచ్చరిక**





**న్యాల్ కల్, అక్టోబర్ 25, (జనం సాక్షి) :** జాతీయ ఉత్పాదక మండలి (నిమ్జ్) ప్రాజెక్టుకు కేటాయించిన ప్రభుత్వ భూముల్లో.. కొందరు అక్రమార్కులు ప్రభుత్వ భూమిలో అక్రమంగా మైనింగ్ పై రెవెన్యూ అధికారులు మెరుపు దాడి చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, గణేష్ పూర్ గ్రామ శివారులో అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తున్న సమాచార నేపథ్యంలో జహీరాబాద్ డివిజన్ ఆర్డీఓ దేవుజా.. న్యాల్ కల్ మండల ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్యామ్ రావు, ఆర్డీఓ సీసీ జైపాల్ రెడ్డి, గ్రామ పాలన ప్రత్యేక అధికారి పీరప్ప, స్థానిక హద్నూర్ పోలీస్ బృందంతో కలిసి దాడి చేశారు. జాతీయ ఉత్పాదక మండలికి కేటాయించిన సర్వే నెంబర్ 82, 25.1 ఎకరాల్లో అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ ను అధికారుల బృందం పరిశీలించారు. మైనింగ్ కొనసాగుతున్న స్థలంలో రూ: కోటి విలువచేసే ఓ ఇటాచిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఇటాచిని తహసిల్దార్ ప్రభు సమక్షంలో స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తున్న సంబంధిత అక్రమార్కులు, యంత్రాలపై చట్టపరమైన కేసులు నమోదు చేయాలని ఆర్డీఓ దేవుజా తహసిల్దార్ ప్రభు, ఎస్సై సుజిత్ లకు ఆదేశించారు. రెవెన్యూ అధికారులు, గ్రామ పంచాయతీ, స్థానిక పోలీస్ సిబ్బంది అక్రమ మైనింగ్ పై దాడి చేస్తున్నట్లు.. అక్రమ మైనింగ్ దంతా కొనసాగించే మైనింగ్ మాఫియా దారులకు ముందస్తు సమాచారం అందడంతో మైనింగ్ కొనసాగిస్తున్న స్థలంలో ఇటాచి మినహా ఇతర వాహనాలు, పలు పరికరా లు, తదితర సామాగ్రిని సురక్షిత ప్రదేశానికి తరలిచ్చినట్టు విశ్వసనీయ సమాచారం.

**అధికారులకు సమాచారం ఇవ్వకున్న దాడి చేస్తాం**
**- జహీరాబాద్ ఆర్డిఓ దేవుజా.**

స్థానిక రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ బృందం, తదితర శాఖలకు ముందస్తు సమాచారం ఇవ్వకుండానే నేరుగా వచ్చి దాడి చేస్తామని, అక్రమ మైనింగ్‌కు సహకరించే వ్యక్తులు ఎవరినైనా ఉపేక్షించేది లేదని, చట్ట పరమైన చర్యలు తప్పవని ఆర్డిఓ హెచ్చరించారు. ప్రభుత్వ భూములు మైనింగ్, ఇతరత్రా వ్యాపారాలు కొనసాగిస్తే చూస్తూ ఊరుకోమని, తప్పవని హెచ్చరించారు.

# జనసంద్రమైన చాకరిమెట్ల



**శివ్వంపేట అక్టోబర్ 25 జనంసాక్షి :** కార్తీకమాసం మొదటి శనివారాన్ని పురస్కరించుకొని చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయానికి వివిధ ప్రాంతాలతో పాటు జంట నగరాల నుంచి భక్తులు తరలివచ్చి ఆలయ ంలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికీ పంచామృతాభిషేకాలు, చందన, ఆకు పూజలు చేపట్టారు. ఆ తర్వాత సత్యనారాయణ స్వామి మండపంలో భక్తులు, దంపతు ల వారీగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు చేసుకున్నా రు. రామాలయంలో కూడా సీత సమేత రామచంద్రమూర్తిని దర్శించుకున్నారు.

**అంజన్న క్షేత్రానికి 10 క్వింటాళ్ల బియ్యం వితరణ**

కార్తీకమాసం మొదటి శనివారం సందర్భంగా నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ప్రభాకర్ రెడ్డి కుటుంబం నిత్య అన్నప్రసాదమునకు 10క్వింటాళ్ల బియ్యం, 50 కేజీల పప్పులతో పాటు కిరాణా సామాగ్రి, కూరగాయలు అందజేశారు. అదేవిధంగా నిత్యాన్నప్రసాదమునకు రాజు యాదవ్, డీ. రవీందర్, ఒగ్గు శంకర్‌లు సహకరించి నిత్యాన్న ప్రసాదమును ఒకోక్కరు 15 వేల రూపాయల చొప్పున చెల్లించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయశర్మ, ఈవో శ్రీనివాస్, అర్చకులు దేవధత్తు శర్మ, పూజారులు, సిబ్బంది భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నారు.

## ఒకే కేంద్రం 2సార్లు ప్రారంభం

**శివ్వంపేట అక్టోబర్ 25 జనంసాక్షి :** మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఫ్యాక్స్ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి, అలాగే పిఏసీఎస్ డైరెక్టర్ యాదయ్య గౌడ్ లు ఒకే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వేరువేరుగా ప్రారం భించారు. ముందుగా పిఏసీఎస్ డైరెక్టర్ యాద య్య గౌడ్ బీఆర్ఎస్ నాయకులతో ప్రారంభిం చారు. అయితే ఈ విషయం తెలుసుకున్న ప్యాక్స్ చైర్మన్ వెంకట్ రాం రెడ్డి, ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఫ్యాక్స్ సీఈవో మధు యాదవ్, వ్యవసాయ అధికారి లావణ్య ఫ్యాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డితో కలిసి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ విషయంపై సీఈవో మధును వివరణ కోరగా ప్రభుత్వం నిబంధనలు, ప్రోటోకాల్ ప్రకారం ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డిని ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభానికి ఆహ్వానిం చామని, ఎమ్మెల్యే వస్తామని రాలేదన్నారు. అధికారులతో కలిసి ప్రోటోకాల్ ప్రకారం ప్రారంభం చేయకుండా, డైరెక్టర్ యాదాగౌడ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి సిబ్బందిని బెదిరించి, కొనుగోలు కేంద్రంను ప్రారంభించడం సరికాదన్నారు.

# అక్రమ కల్లు దుకాణం నిర్వాహకులపై చర్యలు

**కోరుతూ జిల్లా ఎక్సైజ్ అధికారికి ఫిర్యాదు**

**హత్నూర, అక్టోబర్ 25 (జనం సాక్షి)**
మండలంలోని బోర్పట్ల గ్రామ సమీపంలో గల ప్రధాన రహదారికి ఆనుకుని నిర్వహిస్తున్న అక్రమ కల్లు దుకాణం నిర్వాహకులపై చర్యలు కోరుతూ శనివారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు ఫిర్యాదు చేసినట్లు మాలల హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసాల విఠల్ తెలిపారు.ఎలాంటి అనుమతి లేకుండా కల్లు దుకాణం నిర్వహించడంతో పాటు కృత్రిమంగా కల్తీ కల్లును తయారు చేస్తూ విక్రయిస్తున్నారని ఆయన ఆరోపించారు.కల్తీ కల్లును సేవించిన అమాయక ప్రజలు అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారని వార న్నారు. కల్లు దుకాణం ప్రధాన రహ దారికి ఆనుకుని ఉండటంతో గ్రామానికి రాకపోకలు సాగించే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. ఈ విషయమై పలు మార్లు ఎక్సైజ్ అధికా రులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వారన్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్న తాధికారులు స్పందించి అక్రమ కల్లు దుకాణాన్ని మూసివేయించడంతో పాటు ర్వాహకులపై చట్ట రిత్యా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసినట్లు ఆయన తెలిపారు.



## టాస్కోఫోర్స్ ఇన్స్పెక్టర్‌గా రాజశేఖర్ రెడ్డి బాధ్యతలు



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 25 (జనం సాక్షి):** టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ గా రాజశేఖర్ రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావుకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

## అల్లాదుర్గంలో పోలీసుల టుకే రన్



**అల్లాదుర్గం అక్టోబర్ 25 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి అల్లాదు ర్గం సీఐ,రేణుక రెడ్డి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో బాగంగా మెదక్ జిల్లా అల్లాదుర్గంలో శనివారం పోలీసులు 2 కే రన్ నిర్వహించారు. కార్యక్రమంలో అల్లాదుర్గం సీఐ,రేణుక రెడ్డి ,సర్కిల్ పరిధిలోని ఎస్సైలు ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు


## ఉచిత గాలికుంటు వ్యాధి టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వసంతకుమారి**



**అమీన్పూర్, అక్టోబర్ 25 (జనం సాక్షి) :** పశువుల కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ వసంతకుమారి పేర్కొన్నారు. శనివారం అమీన్పూర్ మండలంలోని వడక్ పల్లి, కిష్టారెడ్డిపేటలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేశారు. ఈ శిబిరాన్ని సందర్శించిన ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి రాకుండా పశువులకు ఉచితంగా టీకాలను అందిస్తుందన్నారు. వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలుగా వేస్తున్న టీకాలను ప్రతి ఒక్క పశుపోషకుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ గాలికొంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ వచ్చేనెల 15వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ కుమార్, సహాయకుడు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డాగ్ స్క్వాడ్ బృందంచే తనిఖీలు



**మెదక్, అక్టోబర్ 25 (జనం సాక్షి):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారంలోని కిరాణా షాపుల నందు మరియు హొటల్లో మత్తు పదార్థాలు డ్రగ్స్, లిక్కర్లు అమ్ముచున్నారని ముందస్తుగా సమాచారంతో కొల్చారం పోలీస్ వారి తరఫున డాగ్ స్క్వాడ్ బృందంతో తనిఖీలు నిర్వహించారు.



## నిరుపేద కుటుంబానికి అండగా హెల్పింగ్ హ్యాండ్స్

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :** చేర్యాల ప్రాంతానికి చెందిన కాటం గడ్డం సాయిరాం తాపీ మేస్త్రి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. వీరి సతీమణి గడ్డం స్వాతి, వీరికి ఒక 11 నెలల బాబు ఉన్నాడు. గడ్డంస్వాతి గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతుంటే ఆసుపత్రిలో చూపించగా కిడ్నీ సమస్య ఉందని తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఆర్వీఎం హాస్పిటల్ కు వెళ్ళగా అక్కడ ఒక కిడ్నీ పూర్తిగా చెడిపోయిందని దానిని వెంటనే తీసివేయాలని తెలిపారు. సాయిరాం దగ్గర ఉన్న డబ్బులు అన్ని ఇప్పటికే ఖర్చుయిపోయి ఉండగా హాస్పిటల్ ఖర్చుల కోసం దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్న సమయంలో విషయం తెలుసుకున్నా హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థను సమస్యను సంప్రదించడంతో ఆ కుటుంబాన్ని స్వచ్ఛంద సంస్థ దాతల సహాయంతో ఆపరేషన్ చేయించి వారి కుటుంబానికి 2 నెలకు సరిపడా కిరాణం సమానం 50 కేజీ బియ్యం ఇచ్చారు. ఈ సందర్భంగా సాయిరాం కుటుంబం, స్వచ్ఛంద సంస్థ వారు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు




**పటాన్చెరు అక్టోబర్ 25 (జనం సాక్షి)** పటాన్చెరువు మండల పరిధిలోని ముత్తంగి గ్రామం ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ నెంబర్ 3 వద్ద సర్వీస్ రోడ్‌లో నమ్మదగిన సమాచారం మేరకు అనుమానా స్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పోలీసులు విచారించి తనిఖీ చేయగా అతని వద్ద పది కిలోల ఎండు గంజాయి లభించినట్లు సిఐ వినాయక్ రెడ్డి తెలిపారు. మహారాష్ట్ర ఉస్మానాబాద్ జిల్లా చెందిన సంతోష్ మధుకర్ చవాన్ (34) వయసు గల వ్యక్తి రహస్యంగా 10 కిలోల ఎండు గంజాయి కల బ్యాగుతో శనివారం నాడు ముత్తంగి ఔటర్ రింగ్ రోడ్ సర్వీస్ రోడ్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో ఎస్ఐ రాజు తన సిబ్బందితో కలిసి అతనిని విచారించి తనిఖీ చేయగా గంజాయి బయటపడిందని తెలిపారు. అతను వద్దనుండి గంజాయి మరియు ఒక సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. ఎండు గంజాయిని ఒరిస్సా రాష్ట్రంలోని ఖుర్దా గ్రామానికి చెందిన సురేష్ బిహారి వద్దనుండి తక్కువ ధరకు తీసుకొచ్చి నగరంలోఎక్కువ ధరకు అమ్ముకొని సొమ్ము చేసుకునే దురుద్దేశంతో వచ్చినట్టు తెలిపారు. ఎస్ఐ రాజు ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఆసిఫ్ అలీ కేసు నమోదు చేసుకుని పరిశోధనలో భాగంగా ఆ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ తరలించి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో సీట్ల కొరకు దరఖాస్తుకు ఆహ్వానం

- జిల్లా సమన్వయ అధికారి పోలోజు నరసింహాచారి



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :** సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని కేటగిరీలలో ఐదవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు పరిమిత సీట్లు ఉన్నాయని అర్హత కలిగిన బాల బాలికలు ఈనెల 28వన దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సమన్వయ అధికారి పోలోజు నరసింహాచారి తెలిపారు. శనివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు రెండు సెట్ల జిరాక్సు, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో చేర్యాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# స్పెషల్ డ్రైవ్‌పై జిల్లా కలెక్టర్ సమీక్ష



**మెదక్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 25 (జనం సాక్షి):** స్పెషల్ డ్రైవ్ ద్వారా ఈ రోజు ఎన్ని దరఖాస్తులు పరిష్కరించారో అని తహసీల్దార్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆరా తీశారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా రెవెన్యూ సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికార్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శనివారం ఆర్డీవోలు, అదనపు కలెక్టర్ నగేష్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ అక్టోబర్ 22 నుంచి స్పెషల్ డ్రైవ్ ద్వారా చేపట్టిన రెవెన్యూ సమస్యల్ని ఈరోజు వరకు ఎన్ని పూర్తి చేశారని అడిగి తెలుసుకున్నారు. మండలాలు, రెవిన్యూ డివిజన్ వారిగా రెవెన్యూ సమస్యల పరిష్కార పురోగతిని, పరిష్కరించే విధానాన్నీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పది రోజుల్లో 1000 దరఖాస్తులను యెట్టి పరిస్థి తులలో ఐనా తప్పక పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. రెవెన్యూ సమస్యల్ని త్వరిత గతిన పరిష్కరించి ఫిర్యాదుదారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు, తహసిల్దారులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ అధికారుల ప్రజా బాట



**సదాశివపేట అక్టోబర్ 25(జనం సాక్షి)** పట్టణంలోని 8వ వార్డులోని హనుమాన్ నగర్, శక్తి నగర్ ప్రాంతాల్లో శనివారం నాడు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. ప్రజలతో విద్యుత్ సమస్యలపై మాట్లాడి వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు.ఏఈ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి మంగళ, గురు, శనివారాల్లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహిస్తాం. ప్రతి వీధిని వారానికి కనీసం మూడు సార్లు పరిశీలించి సమస్యలు లేకుండా చూసుకుంటాం. విద్యుత్ లోపాలు, వైర్లు తెగిపోవడం లేదా ట్రాన్స్ఫార్మర్ లోపం వంటి సమస్యలు ఉంటే వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు ఫిర్యాదు చేయవచ్చు, అన్నారు. పట్టణంలోని సమస్యలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలను ముందుగా పర్యటించి, విద్యుత్ సంబంధిత ఇబ్బందులు తొలగించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కిషన్, హరీష్, దావూద్, ప్రేమానందం తదితర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



## వెలిగిన లైట్లు

- జనం సాక్షి కథనానికి స్పందన

**కృష్ణ, అక్టోబర్ 25 (జనం సాక్షి):** మండలం గుడేబల్లూర్ పరిధిలోని టై రోడ్డులో ఎట్టకేలకు హై మాస్ట్ విద్యుత్ లైట్లను వెలిగించారు. ఇదివరకే విద్యుత్ సమస్యపై ప్రయాణికులు, ప్రజలు,వాహనదారులు పడుతున్న అవస్థలపై జనం సాక్షి కథనం ప్రచురించింది. దాంతో అధికారులు స్పందించి టై రోడ్డులో యాదగిరి వెళ్లే ప్రధాన రహదారిపై విద్యుత్ బల్బులు వేసి ఇబ్బందులు తొలగించారు. అందుకు సహకరించిన అధికారులకు, జనం సాక్షి కి, కృష్ణ ఏఎస్ఐ సురేందర్ బాబు, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

# సదాశివపేట వ్యవసాయ మార్కెట్ ఆదాయ వ్యయాలపై సమీక్ష



**సదాశివపేట అక్టోబర్ 25(జనం సాక్షి) :** సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సర్వసభ సమావేశం శనివారం వైస్ చైర్మన్ కంది కృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల ఆదాయ-వ్యయ వివరాలను సమీక్షించడంతో పాటు మార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ కంది కృష్ణ మాట్లా డుతూ వ్యవసాయ మార్కెట్ తరపున రైతులకు ఉపయోగపడే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా చేపడతామని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మండల పరిధిలో జరుగుతున్న ఉచిత పశువైద్య శిబిరాలు, అలాగే సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రారంభంపై కూడా సమావేశంలో చర్చించారని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు శివ కుమార్, మధుకర్ రెడ్డి, నరేందర్ గౌడ్, చవాన్ సోమ్లా, కొత్త లక్ష్మణ్ కుమార్, కొమ్ము రమేష్, యూసుఫ్, కళావతి తదితరులు పాల్గొన్నారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి హాజరయ్యారు.

## కపాస్ కిసాన్ యాప్‌పై అవగాహన

**చారకొండ, అక్టోబర్ 24(జనంసాక్షి)** కేంద్ర ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఈఓ వంశీ అన్నారు. ఈ యాప్ పంట ఉత్పత్తులను కనీస మద్దతు ధర సులభంగా, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్,భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నట్లు వెల్లడించారు. ఆధార్ నంబర్‌తో స్వీయ-నమోదుతో పాటు మార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి, క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు. ముందుగా ప్లే స్టోర్ నుండి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు (పట్టాదారు పాస్‌బుక్), పంట రకం,విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు. కపాస్ కిసాన్ యాప్‌పై రైతులకు ఏలాంటి సందేహాలు ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 18005995779 సంప్రదించాలని ఆయన కోరారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :** ఆకునూరు గ్రామంలో ఇటీవల మరణించిన పోరండ్ల తిరుపతి కుటుంబానికి కుటుంబానికి, కెఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొరెడ్ల రాజేశ్వర్ రెడ్డి సహకారంతో శనివారం నాయకుడు కొరెడ్ల రంజిత్ రెడ్డి చింటు 5000 రూపాయలు నగదు, 50 కిలోల బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన తిరుపతి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోరండ్ల వెంకటేష్, పోరండ్ల మల్లయ్య, గడ్డమీది కిష్టయ్య యాదయ్య, భిక్షపతి, బాలయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి నియోజకవర్గ ప్రజలకు అండగా ఎమ్మెల్యే పర్యటన

**- గేదెల మృతి కారణమైన వారిపై కఠిన చర్యలకు ఆదేశం**
**- ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 25 జనంసాక్షి**

గోపాల్పేట మండలం జైన్ తిరుమలాపురం గ్రామంలో శుక్రవారం ఉదయం కరెంట్ షాక్‌తో పూసల చెరువులో రైతులు మద్దుల కొల్ల మల్లయ్య, భాస్కర్ రెడ్డిలకు చెందిన 8పాడి గేదెలు మృతి చెందాయి. ఈ క్రమంలో శనివారం ఉదయం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తిరుమలాపురం గ్రామంలోని పాడి గేదెల మృతి చెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు .పాడి గేదెల మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కరెంట్ షాక్ తో గేదెలు మృత్యువాత పడుతున్నాయని తెలిసి కూడా నిర్లక్ష్య వైఖరి వహించిన విద్యుత్ శాఖ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎనిమిది గేదెలు మృతి చెందడంతో వాటి పిల్లలకు తల్లి పాలు లేక ఇబ్బంది పడుతున్నాయని,దయచేసి ఇందుకు సంబంధించి ప్రభుత్వ సహాయ సహకారాలు అందించాల ని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేని కోరారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వపరమైన సహాయ సహకా రాలు పూర్తిస్థాయిలో అందిస్తామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయంగా మద్దుల కొల్ల మల్లయ్యకు రూ.18000, భాస్కర్ రెడ్డికి రూ.6000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గ్రామం లో మురికి కాలువలు లేవని విద్యుత్ స్తంభాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వాపో యారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే అక్కడి నుంచి అధికారులతో మాట్లాడి వెంటనే గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గోపాల్పేట మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సత్యశీలారెడ్డి, కొంకి వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే**

వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శుక్రవారం పెద్దమందడి మండల పరిధిలోని, జంగమయ్య పల్లి, ముందరి తండా, అల్వాల గ్రామంలోని పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన శకుంతల ఇటీవల మృతి చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన చెన్నమ్మ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం ఎమ్మెల్యే పరామర్శించి చెన్నమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం జంగమయ్య పల్లి గ్రామానికి చెందిన మాసమ్మ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ముందరి తాండ గ్రామానికి చెందిన గోపాల్, సాలమ్మల కూతురు జ్యోతి ఇటీవల మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జ్యోతి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అల్వాల గ్రామానికి చెందిన షకీల్ పాషా మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న షకీల్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ బాలరాజు మల్లేష్ నరసింహ యాదగిరి సురేందర్ గౌడ్, వేణు గౌడ్ మన్యం బుచ్చన్న, శంకర్ నాయక్, అల్వాల గ్రామం కాంగ్రెస్ పార్టీ నాయకులు సుదర్శన్ రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి తోపాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**నూతన గృహప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే**

వనపర్తి పట్టణానికి ఆర్టీసీ కండక్టర్ సి. శివరాం రెడ్డి పట్టణంలోని మర్రికుంట పద్మావతి కాలనీలో నూతన గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ క్రమంలో శని వారం నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై సత్యనారాయణ స్వామి రథ తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.ప్రతి మనిషి జీవితంలో సొంతిల్లు అనేది గొప్ప కలగా ఉంటుందని అలాంటి కల నెరవేరిన నాడే యజమానికి ఎంతో మన స్మృతి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పెబ్బేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వారికి ఆదిత్య, వనపర్తి పట్టణ మాజీ కౌన్సిలర్లు, సమన్వయకర్త లక్కాకుల సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**వారం రోజుల్లో ఖాన్ చెరువు కెనాల్ పనులు పూర్తవ్వాలి**
**అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**
**ఆరేళ్లుగా అస్తవ్యస్తంగా కాలువ పనులు పట్టించుకోలేదని**
**అధికారులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే**

గత ఆరున్నర సంవత్సరాలుగా కొనసాగు తున్న కాన్చెరువు కెనాల్ నిర్మాణం పనులు నేటికీ నత్త నడకన తాగడంపై వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తాయపల్లి సమీపంలో 150 మీటర్ల కాలువ తవ్వేందుకు అటవీ శాఖ అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించడంపై ఆయన తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తం చేశారు. వారం రోజుల్లో కెనాల్ పనులు పూర్తవ్వాలని లేదంటే తానే స్వయంగా పనులు చేయించాల్సి వస్తుందని ఎమ్మెల్యే అధికారులను హెచ్చరిం చారు. చందాపూర్ రోడ్డు నిర్మాణం పనుల సైతం అలాగే ఉన్నాయని రోడ్డు నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ఎమ్మె ల్యే అధికారులను ఆదేశించారు. కెనాల్ సమస్యను పరిష్కరించే ముందుకు వచ్చే సహకరించిన గ్రామ రైతులను ఆయన శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లింకు కెనాల్ కు సంబంధించిన పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కిచ్చారెడ్డి, శంకర్ నాయక్, అటవీ శాఖ అధికారులు నీటిపారుదల శాఖ అధికారులు ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్ట్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే**

కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన బిగ్ టివి జర్నలిస్ట్ శంకర్ గౌడ్ కుటుంబ సభ్యు లను శనివారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఇటీవల శంకర్ గౌడ్ సతీమణి అనారోగ్యంతో మృతి చెందడంతో ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆమె మృతికి గల కారణాల ను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బంది ఉన్న తాను అండగా ఉంటానని ఆవేదన చెందవలసిన అవసరం లేదని జర్నలిస్ట్ కుటుంబానికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు సురేంద్రనాథ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కరాటే శివ, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ, గ్రామస్తులు తోటి జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

**ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇంటి బిల్లుల మంజూరు**
**ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్దిదారు లకు ఎలాంటి ఆటంకం లేకుండా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు మంజూరు అవుతున్నాయని లబ్దిదారులు ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం పెద్దమందడి మండలం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన గొల్ల శ్యామలమ్మ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను ఆయన పరిశీలించారు. తనకు మొదటి విడత బిల్లు లక్ష రూపాయలు అందిందని రెండో విడత మరో రెండు మూడు రోజుల్లో అందరూ ఉన్నట్లు అధికారులు చెప్పారని శ్యామలమ్మ ఎమ్మెల్యేకి తెలిపారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటిని నిర్మించుకునేందుకు ఎదురు చూస్తున్న మాకు పదేళ్లుగా సహకారం కాలేదని నేడు ఇందిరమ్మ రాజ్యంలో మాలాంటి వారికి ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మిం చి ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆమె వాపోయారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని విడతలవారీగా 5 లక్షల రూపాయలు మీ అకౌం ట్లోనే జమవుతాయని దళా రులను నమ్మి మోసపోకూ డదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, బాలరాజు, మల్లేష్ , నరసింహ, యాదగిరి, సురేందర్ గౌడ్, వేణు గౌడ్, మన్యం, బుచ్చన్న పాల్గొన్నారు.

**తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే**

పెద్దమందడి మండలం బలిజపల్లి గ్రామంలో శనివారం కురిసిన వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. త్వరలోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అన్నదాతలు పండించిన చివరి ధాన్యపు గింజ వరకు కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.











**కవిత్వం ప్రజాప్రతినిధులకు ప్రేరణను ఇస్తుంది ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టు, కవి గంగవరం రామకృష్ణారెడ్డిని శనివారం సన్మానించారు. రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే గారిపై రాసిన తూడి మేఘమై కురిసె వనపర్తి, అనే కవితను ఫ్రేమ్ రూపంలో వారు ఎమ్మెల్యేకి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ రామకృష్ణారెడ్డి లాంటి కవులు రాసే కవిత్వాలు, వార్తలు ప్రజాప్రతినిధులను ఉత్తేజ పూర్వకంగా పనులు చేసేలా చేస్తాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై కథనాలు రాయాలని సూచించారు.ముఖ్యమంత్రి పై రాసిన కవిత, ఆయన జీవితాన్ని ప్రతిబింబించేల ఉందని ఆయన విజయానికి ప్రేరణ అవుతుందన్నారు. ముఖ్య మంత్రి సమయం దొరికిన వెంటనే ఈ కవితను స్వయం గా బహుకరించేలా చూస్తానని మేఘారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంబటి స్వామి, పవన్ కుమార్ , శేఖర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.











## డాగ్ స్క్వాడ్ తనిఖీలు

**చిలప్ చేడ్,25అక్టోబర్ జనంసాక్షి :** మండలంలోని చిట్కుల్ గ్రామ పరిధిలోని గల కిరాణా కొట్టులలో డాగ్ స్క్వాడ్ తో తనిఖీలు నిర్వహించిన పోలీస్ సిబ్బంది. చిట్కూల్ గ్రామంలోని కిరాణా కొట్టులలో మాదక ద్రవ్యాల పైన అలాగే బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సతీష్, దేవిసింగ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా యువజన క్రీడల అధికారిగా గంగాల రమేష్




- సన్మానించిన మండల విద్యాధికారి

**శివ్వంపేట అక్టోబర్ 25 జనంసాక్షి :** జిల్లా యువజన క్రీడల అధికారిగా గంగాల రమేష్ ఇటీవల నియమితులయ్యారు. శనివారం గంగాల రమేష్ శివ్వంపేట కు వచ్చిన సందర్భంగా శివంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బుచ్చానాయక్, గంగాల రమేష్ ను శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బుచ్చా నాయక్ మాట్లాడుతూ గూడూరు గ్రామానికి చెందిన గంగాల రమేష్ వ్యాయామ ఉపాధ్యాయుడిగా దౌల్తాబాద్, శివ్వంపేట, తూప్రాన్ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి విశేషమైన కృషి చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాంతం ఎంతో మంది క్రీడాకారులను తయారుచేసి జాతీయస్థాయిలో ఆడేటట్లు కృషి చేసిన ఘనత వారికే దక్కుతుంన్నారు. జిల్లాస్థాయిలో ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు. కార్యక్రమంలో శివంపేట,పిల్లుట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, శ్రీనివాస్ రెడ్డి, ఎస్జీటి యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం, పిఆర్టియు మండల అధ్యక్షులు అనిల్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు నర్సాగౌడ్, యాదవ రెడ్డి, మండల కార్యదర్శి బాబా, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, సురేష్, చంద్రమోహన్, మహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## సిసిఐ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల

ఈ యాప్ విధానాన్ని రద్దు చేసి, గతంలో లాగా కొనుగోళ్లను సరళీకృతం చేయాలని కోరారు. డైరెక్ట్‌గా వచ్చి, వాహనంలో పత్తిని వే-బ్రిడ్జ్‌పై తూకం వేసి, వారి అకౌంట్‌లో డబ్బులు పడే విధానాన్ని పునః ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో పునారాలోచన చేయాలని, పత్తిలో 8-12 శాతం తేమ ఉంటేనే కొంటామనడం కూడా సరికాదని, ఇటీవల వర్షాల కారణంగా అంత తక్కువ తేమ శాతం ఉండదని, దీనివల్ల ఒక్క రైతు కూడా రాలేరని తెలిపారు. రంగు మారిన పత్తిని కూడా కొనుగోలు చేయాలని తెలిపారు. దేశంలో కానీ రాష్ట్రంలో కానీ ప్రభుత్వాలు ఏ పని తలపెట్టిన రైతులకు మేలు చేసే విధంగా ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మల్దకల్ పాక్స్ చైర్మన్ తిమ్మారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ ట్రిబ్యునల్ చైర్మన్ బండారి భాస్కర్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, ఎంపీపీ విజయ్ కుమార్, ఎంపీపీ ప్రతాప్ గౌడ్, సీనియర్ నాయకులు రమేష్ నాయుడు,సత్య రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లు సోమన్న,అంజి, తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్పీగా ఎంపికైన గోర్ల సుమశ్రీని సన్మానించిన జిల్లా ఎస్పీ

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 25 జనంసాక్షి**

వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్‌కు చెందిన గోర్ల కృష్ణయ్య, సంతోషమ్మ దంపతుల కుమార్తె గోర్ల సుమశ్రీ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన గ్రూప్-1 ఫలితాలలో డీఎస్పీగా ఎంపికైన సందర్భంలో, శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ని మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ఎస్పీ సుమశ్రీని శాలువాతో సన్మానించి హృదయ పూర్వ కంగా అభినందించారు.

భవిష్యత్తులో పోలీసు వ్యవస్థలో ప్రజలకు ఆదర్శప్రాయమైన సేవలు అందించాలని ఆమెకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యువత తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఉన్నత స్థానాలను అధిరోహిం చడం ఎంతో గర్వకారణం. సుమశ్రీ విజయం అనేక మందికి స్ఫూర్తిదాయకమన్నారు. పోలీసు సేవ అనేది ప్రజలకు అంకితభావంతో చేయాల్సిన పవిత్ర బాధ్యత. అవినీతికి దూరంగా



ఉండి నిష్పా క్షికంగా ప్రజలకు సేవ చేయడం ద్వారా మాత్రమే నిజమైన గౌరవం పొందవచ్చుని. సుమశ్రీ లాంటి ప్రతిభావంతులైన యువత పోలీసుశాఖలో చేరడం సమాజానికి గర్వకారణం" అన్నారు. సుమశ్రీ తన తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, ఆశీస్సు లు, గురువుల మార్గదర్శకత వల్ల విద్యా మార్గంలో నడిపిన సహకారం వల్లే ఈ స్థాయికి చేరుకున్నారని తల్లిదండ్రుల ప్రోత్సా హం, నిబద్ధత పిల్లల విజయానికి మూలాధారం. సుమశ్రీ విజయం అనేక యువతకు స్ఫూర్తిగా నిలుస్తుందని సుమశ్రీ తన తల్లిదండ్రుల ఆశీస్సు లు, గురువుల మార్గ దర్శకత వల్లనే ఈ స్థాయికి చేరుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సుమశ్రీ తల్లి సంతోషమ్మ, మాదిగ దండోరా రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెం ట్, కోళ్ల వెంకటేష్, సామాజిక కార్యకర్త, సోమ శేఖర్, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీలో.. అభియోగాలు సమర్పించాలి

**మల్దకల్ అక్టోబర్ 25 (జనంసాక్షి)**

మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో శనివారము రాష్ట్ర సామాజిక తనిఖీ డైరెక్టర్ ఉమారాణి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 2018-2025 వరకు సామాజిక తనిఖీలో వచ్చిన అభియోగాలు,వాటికి సమాధానాలు వచ్చే డిసెంబర్ నాటికి సమర్పించాలని ఆమె ఆదేశించారు.ప్రతి సామాజిక తనిఖీలో ఎలాంటి అభియోగాలు రాకుండా చూసుకోవాలని చెప్పారు. రికార్డు 100% సామాజిక తనిఖీ వారికి ఇవ్వాలి.సామాజిక తనిఖీ వారు మండలానికి రాకముందే ముందే అన్ని చెక్ చేసుకోవాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో



ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి,ఎంపీఓ రాజశేఖర, ఏపీవో సుజాత, ఈసి నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మీకు మా వంతు సహకారం అందిస్తాం

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి

**శివ్వంపేట అక్టోబర్ 25 జనంసాక్షి:** శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో గత కొన్ని రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రెండు కుటుంబాలకు చెందిన బండారి ఎల్లయ్య, పిల్లి మారుతి కుటుంబాలను శనివారం సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బండారి గంగాధర్, పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి లతో కలిసి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీకు మా వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజీఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు, కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య, బండారి



ముత్యాలు, బండారి నాగేష్, గుల్లయ్య గారి రాములు, బోను లింగం, పిల్లి వెంకటయ్య, విద్యా కమిటీ మాజీ చైర్మన్ పీల్లి మధు, బండారి సాయి కిరణ్, పిల్లి నరేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా పిడిఎస్ బియ్యం పట్టుకున్న టాస్క్ ఫోర్స్

**మెదక్, అక్టోబర్ 25 (జనం సాక్షి):** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఈ రోజు శనివారం తెల్లవారుజామున దాడి నిర్వహించారు. ఈ దాడిలో కొల్చారం మండలం, పోతన్‌శెట్టిపల్లి గ్రామ పరిధిలోని ఎడుపాయల టీ-జంక్షన్ వద్ద, అక్రమంగా తరలిస్తున్న 370 పీడీఎస్ బియ్యం సంచులు (ప్రతి సంచి 50 కిలోలు) తీసుకెళ్తున్న ఒక డీసీఎం వాహనాన్ని ఆపి పట్టుకున్నారు. పట్టుబడిన వాహనం మరియు బియ్యం సంచులను కుల్చారం పోలీస్ స్టేషన్‌కు అప్పగించి, కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని, ఇటువంటి చర్యలపై ఎల్లప్పుడూ పోలీసుల నిఘా




కొనసాగుతుందని తెలిపారు. అలాగే ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు.

## పేదింటి అమ్మాయి పెండ్లికి ఆర్థికసాయం

- మాజీ సర్పంచ్ ముక్తాల శేఖర్



**వెల్దండ అక్టోబర్ 25 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామంలోని గొల్లోనిపల్లి కి చెందిన నీరు పేద కుటుంబం అయినా దున్నల జంగమ్మ w/o జంగయ్య కూతురు వివాహానికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్ ముదిరాజ్ పేదింటి బిడ్డకు ఆర్థిక సహాయంగా రూ. 4000 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో కల్యాణ లక్ష్మి పేరుతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి కల్యాణ లక్ష్మి పేరుతో లక్ష రూపాయలు అందజేసేవారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలలో తులం బంగారం లక్ష రూపాయలు అందజేస్తామని చెప్పి మాట తప్పారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాగేయ్య గౌడ్, కృష్ణయ్య, గోరటి, దశరథం,డేరంగుల రమేష్, జగన్, సత్తయ్య, శంకరయ్య, శ్రీకాంత్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ చేర్యాల మండల కన్వీనర్‌గా జంగిటి యాదగిరి

**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :** ఎమ్మార్పీఎస్ జిల్లా కో ఇంచార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ ఆధ్వ ర్యంలో చేర్యాల ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గా జంగిటి యాదగిరి మాదిగ ను ప్రకటించారు. ఈ సందర్భంగా జంగిటి యాదగిరి మాదిగ మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ రానున్న రోజుల్లో ఏ పిలుపు ఇచ్చిన బధ్యతగా పని ఎమ్మార్పీఎస్‌ను మరిత ముందుకు తీసుకుపోతానని తెలిపారు. డివిజన్ ఇంచార్జ్ గడిపే బాలనర్సయ్య మాదిగ, ఎంఎస్పి జిల్లా నాయకులు సనవాల ప్రసాద్ మాదిగ, స్వామి పాల్గొన్నారు.



# నేత్రదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి

కత్తుల రాంరెడ్డి,
ప్రధానోపాధ్యాయుడు



**నంగునూరు, అక్టోబర్ 25 (జనం సాక్షి)**
నేత్ర దానం కొరకై ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావడం ద్వారా అంధత్వాన్ని నివారించ వచ్చునని అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి పిలుపునిచ్చారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు, అంక్షాపూర్ గ్రామస్తులకు శనివారం ఆధ్య కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఉన్నత పాఠశాల విద్యార్థులకూ పరీక్షలు చేశారు. కంటి వైద్య నిపుణులు బాల కిషన్, మాధవి కంటి పరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలతో పాటు మందులు అందించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని సిద్దిపేటలోని ఆధ్య ఆసుపత్రికి తరలించి శస్త్ర చికిత్సలు చేయించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కత్తుల రాంరెడ్డి మాట్లాడుతూ నేత్ర దానంపై అపోహల వల్ల నేత్ర దానం చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని చెప్పారు. పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదని, మరణించిన అయిదు గంటల లోపు మరణించిన వారి నేత్రాలను సేకరించి భద్రపరిస్తే మరో ఇద్దరు అంధులకు చూపు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆధ్య కంటి ఆసుపత్రి వారు పేద ప్రజలకు తమ వైద్య సహాయాన్ని అందజేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కంటి వైద్య నిపుణులు బాలకిషన్ మాట్లాడుతూ మానవ శరీరంలో అన్ని అవయవాల కన్నా కళ్ళు చాలా ముఖ్యమైనవని చెప్పారు. కళ్ళను చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కంటి సమస్యలు ఎదురైనప్పుడు వైద్యున్ని సంప్రదించాలని తెలిపారు. కళ్ళను చల్లని నీటితో శుభ్రంగా కడు క్కోవాలని సూచించారు. మెత్తటి పొడి వస్త్రంతో నెమ్మదిగా తుడుచుకోవాలని చెప్పారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు కంటి అద్దా లను గాని, హెల్మెట్ గాని తప్పకుండా ధరించి దుమ్ము, ధూళి నుండి కళ్లను కాపాడుకో వాలని తెలిపారు. ఈ సందర్భంగా కంటి వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఒగులం రాజిరెడ్డి, నారాయణ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముస్త్యాల మోడల్ స్కూల్, కాలేజ్ విద్యార్థులకు రక్షణ చట్టాలపై అవగాహన




**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :**
చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలపై, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాలపై హుస్నాబాద షీటీమ్ బృందం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బృందం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకుండ, గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని, నూతన చట్టాలు, మహిళల రక్షణ, సైబర్ నేరాలపై జాగ్రత్తలు,షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాలపై చర్చించారు. విద్యార్థులు ఎప్పుడూ సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్ కలిగి ఉండాలని, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద షీటీమ్ బృందం ఏఎస్ఐ సదయ్య, మహిళ కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాదు విజయవంతం చేయండి



- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు
గుడిగానిపల్లి రాజు

**వెల్దండ అక్టోబర్ 25 (జనంసాక్షి) :**
సుప్రీం కోర్టు ప్రధానమూర్తి బిఆర్ గవాయిపై సెంట్రల్ హాల్లో రాకేష్ కిషోర్ లాయర్ దాడిని నిరసిస్తూ ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే తలపెట్టిన ఛలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ర్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గుడిగానిపల్లి రాజు అన్నారు. శనివారం మండల కేంద్రంలో శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎమ్మా ర్పీఎస్ మండల ఇన్చార్జి మంగళగిరి శీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావే శంలో గుడిగాన్పల్లి రాజు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జరిగిన దాడి భారత రాజ్యాంగం మీద, దళితుల ఆత్మ గౌరవం పై దేశానికి స్వాత్రంత్రం వచ్చి 80 యేండ్లు గడుస్తున్నా దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవాయి మీద దాడిని ఇప్పటి వరకు దాడి చేసిన వ్యక్తిపై మీద ఎలాంటి చర్యలు తీసుకోకుండ ఢిల్లీ పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ పూర్తిగా విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు నిరసిస్తూ గవాయి మీద దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవ మహా ర్యాలీ ప్రదర్శన లో వివిధ సంఘాల, రాజకీయ, ప్రజా సంఘాల దళితులు పాల్గొనాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బల్లె జగన్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి, బహుజన వాది కానుగుల జంగయ్య, మాల మహానాడు రాష్ట్ర నాయకుడు నిరంజన్, మంగళ గిరి సత్యం,గ్రామ కమిటీ నాయకులు రమేష్ మాదిగ, మండల నాయకులు చొక్కన్న పెద్దయ్య , అంజయ్య, నవీన్ మాదిగలు పాల్గొన్నారు.

## కడవేర్గు గ్రామపంచాయతీలో ప్రింటర్ దొంగతనం




**చేర్యాల (జనంసాక్షి) అక్టోబర్ 25 :** కడవేర్గు గ్రామపంచాయతీ గుర్తు తెలియని వ్యక్తులు ప్రజలకు విజ్ఞప్తి కార్యాలయంలో ప్రింటర్ దొంగిలించారు. ఈ విషయంపై గ్రామ పంచాయితీ కార్యదర్శి మండల పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి, గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. దొంగలించిన వ్యక్తులు ఎవరైనా తెలిసి చేసిన, తెలియక చేసిన దొంగతనం వలన అనవసరంగా జైలు పాలు అవుతారని, దొంగిలించిన వస్తువును తిరిగి తెచ్చి గ్రామపంచాయతీ ఆఫీస్ లో పెడితే వారిపై ఎలాంటి చర్యలు లేకుండా చూస్తామని లేనియెడల పోలీసు విచారణలో పట్టుబడినచో వారిపై చట్టపరమైన చర్యలు (జైలు శిక్ష)తీసుకుంటామని తెలిపారు.



## గ్రామ సభను బహిష్కరించిన మనోహరాబాద్ ప్రజలు

**మనోహరాబాద్, అక్టోబర్ 25 (జనం సాక్షి):**
మనోహరాబాద్ గ్రామంలో గ్రామస్తుల సమస్యల పరిష్కరించని గ్రామసభలు ఎందుకు అంటూ గ్రామస్తులు గ్రామసభ బహిష్కరించారు. మనోహరాబాద్ లో అనేక సమస్యలు నెలకొన్నాయని వాటిని ముందుగా పరిష్కరించాలని సెక్రటరీతో వాదించారు. ముఖ్యంగా అక్కడక్కడ వీధి దీపాలు లేకపోవడం, కాలనీలలో ఎక్కడ చెత్త అక్కడే ఉండిపోవడం, దోమల, ఈగల నివారణ మందులు పిచికారి చేయకపోవడం ఇలా అనేక సమస్యలు నెలకొన్నాయని గ్రామస్తులు పలుమార్లు గ్రామ సెక్రెటరీ దృష్టికి తీసుకెళ్లిన బేఖాతర్ చేస్తూ పనులు చేయకపోవడంతో గ్రామస్తులు గ్రామ సభను బహిష్కరించారు. ముఖ్యంగా గ్రామ అధికారి విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శించడం పనుల జాప్యం చేయడంతో గ్రామస్తులు అసహనం వ్యక్తం చేశారు. నూతన ఇండ్ల నిర్మాణంలో ఎన్ఓసి విషయంలో మొండి వైఖరి చూపిస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. ఇందులో ఇందులో మాజీ ఎంపీటీసీ లతవెంకట్ గౌడ్, ఫ్యాక్స్ డైరెక్టర్లు జావేద్ పాషా, వెంకట్ రెడ్డి, కులసంఘాల పెద్దలు, మహిళలు, పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సీ, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏకు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎఈఆర్ఆఓల ఆధ్వర్యంలో బిఎల్ఓ సూపర్ వైజర్లు, బిఎల్ఓలు బిఎల్ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ కలెక్టరేట్ కార్యాలయం నుంచి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ వీసీలో పాల్గొని ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ నగేష్ లోమ్, ఆర్డీ వోలు మెదక్ రమాదేవి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, తహసీల్దార్‌లు, కలెక్టరేట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## మా భూముల్లో కాలేజీ వద్దు

### ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఆవేదన



**గద్వాల,అక్టోబర్ 25(జనంసాక్షి) :** ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 2013లో లబ్ధిదారులైన ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనార్టీ వర్గాల ప్రజలకు కేటాయించిన భూముల్లో మెడికల్, నర్సింగ్ కాలేజీ నిర్మాణం జరగబోతోందని వార్తలు వెలువడడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ భూములు పేదల నివాస అవసరాల కోసం కేటాయించబడ్డాయని, ఇప్పుడు వాటిని ప్రభుత్వ ప్రయోజనాల కోసం మార్చడం అన్యాయం అని బాధితులు పేర్కొన్నారు. హైకోర్టు ఇప్పటికే లబ్ధిదారుల పక్షాన తీర్పు ఇచ్చినప్పటికీ, ప్రభుత్వం దానిని లెక్కచేయకపోవడం విచారకరం అని అన్నారు.ఈ అంశాన్ని మానవ హక్కుల కమిషన్, మంత్రి గమనించి, పేదలకు న్యాయం చేయాలని వారు కాంగ్రెస్,సీనియర్ సిటిజన్ నాయకులకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గంజిపేట శంకర్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహ్మద్ ఇసాక్, మాజీ కౌన్సిలర్ భీంసేన్ రావు, సీనియర్ సిటిజన్ ఫోరమ్ అధ్యక్షుడు మోహన్ రావు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

### రాజగోపాల్‌పేట ఎస్సై వివేక్



**నంగునూరు అక్టోబర్ 25 (జనంసాక్షి) :** అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ హెచ్చరించారు.మండల పరిధిలోని బద్దిపడగ గ్రామంలో శనివారం రోజు వెహికల్ చెకింగ్ చేస్తుండగా బస్వాపూర్ నుంచి సిద్దిపేట వైపు అక్రమంగా టీఎస్ 36ఎం 4166 నెంబర్ గల ట్రాక్టర్ పై ఇసుక తరలిస్తున్నట్టు గుర్తించి ట్రాక్టర్ ఓనర్ దండమైన మధు తో పాటు డ్రైవర్ తాడెం మనోహర్ ను అదుపులో తీసుకొని తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ : ఎమ్మెల్యే



**పాపన్నపేట, అక్టోబర్ 25 (జనంసాక్షి) :** మండల పరిధి లోని లక్ష్మీనగర్ గ్రామానికి చెందిన పి.రాధకృష్ణ ఇటీవల మరణించగా శనివారం దశ దిన కర్మ కార్యక్రమం అ గ్రామంలో ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విచ్చేసి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం ఓ కుటుంబానికి నిత్యవసర సరుకులు,ఆర్థిక సాయం అందజేశారు. ఈసందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,నాని,ఆకుల శ్రీనివాస్,నరేందర్ గౌడ్,మల్లప్ప, శంకర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.

# పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

### కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో మహిళల ఆర్థిక భద్రత : మంత్రి దామోదర్ రాజనర్సింహ




**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 25 (జనంసాక్షి) :** కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి తోడ్పాటు అందిస్తాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని పి.ఎస్.ఆర్. గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గం లోని వివిధ మండలాలకు చెందిన 341 మంది అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక భద్రత కోసం చేపట్టిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు మహిళల జీవితాల్లో వెలుగు నింపుతున్నాయి అన్నారు. ఈ పథకాల ద్వారా పేద కుటుంబాల కుమార్తెల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ప్రభుత్వం సామాజిక న్యాయం, సమానత్వం స్థాపించేందుకు కృషి చేస్తోంది అని తెలిపారు. ప్రతి లబ్ధిదారుని దగ్గరికి ప్రభుత్వ పథకాల ఫలితం చేరేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి ఈ సందర్భంగా సంగారెడ్డి నియోజక వర్గం లోని కంది మండలం లో – 41 మంది , కొండాపూర్ మండలం – 83, సదాశివా పేట – 46, సంగారెడ్డి మండలం లోని – 171 మంది, మొత్తం 341 మంది లబ్దిదారులకు 3కోట్ల 41 లక్షల 39 వేల 556 రూపాయల కల్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కులను టీజీఐఐసీ ఛైర్పర్సన్ శ్రీమతి నిర్మలా జగ్గారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ లతో కలసి పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంగారెడ్డి ఆర్డీవో రాజేందర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.


# ఎలాంటి పొరపాట్లు తావు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి

### రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి




**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 25 (జనం సాక్షి) :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్,ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని,ఈ ప్రక్రియను ఎ ఈ ఆర్ఆ ఓ ల ఆధ్వర్యంలో బి ఎల్ ఓ సూపర్ వైజర్లు, బి ఎల్ ఓ లు బి ఎల్ ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,బి ఎల్ ఓ లు,ఎల్ ఓ సూపర్ వైజర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, మొదట కేటగిరి ఏ ఓటరు జాబితాను బిఎల్ఓ యాప్ ద్వారా నిర్ధారించిన తర్వాత కేటగిరి సి,డి లను కేటగిరి ఏ కు లింక్ చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా,నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు, తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీకేఎస్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి) :** తాటి చెట్లు, ఈత చెట్లు నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు జేరిపోతుల కృష్ణయ్య గౌడ్ అన్నారు.శనివారం చివ్వెంల మండలంలోని బండమీద చందుపట్ల గ్రామంలో కేజీకేఎస్ నాయకులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ నెల 27న తుంగతుర్తిలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర గార్డెన్ లో జరిగే ఆ సంఘ జిల్లా 4వ మహాసభలకు గీతకార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సంఘ ఆత్మకూర్(ఎస్)మండల అధ్యక్షులు నోముల వెంకన్న గౌడ్,చందుపట్ల సొసైటీ అధ్యక్షుడు శిగ యాదయ్య గౌడ్,నాయకులు శిగ విజేందర్,శిగ ఉప్పలయ్య, సైదులు, అంజయ్య, గుణగంటి బుచ్చయ్య, శ్రీను, సోమయ్య, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.